(xii) -ఇదము:

ఒప్పు-ఇదము=ఒప్పిదము(2:159)

(xiii) -ఇమి/-మి:

కలుగు-ఇమి=కలిమి(2:342)
కల్మి(3:2909)
కూరు-ఇమి=కూరిమి(4:2692)
కూర్మి(2:188)
తాళు-ఇమి=తాలిమి(2:956)
తాల్మి(2:2177)
పేరు-ఇమి=పేర్మి(1:1743)
బలియు-ఇమి=బలిమి(1:3773)
బల్మి(4:3963)

(xiv) -ఉక:

తునియు-ఉక=తునుక(1:4882)

(xv) -క:

అలుగు-క=అలుక(2:1131)
కడఁగు-క=కడఁక(1:3775)
కాఁగు-క=కాఁక(4:4001)
నడచు-క=నడక(5:5003)
మొలుచు-క=మొలక(1:1211)

(xvi) -కడ:

నిలుచు-కడ=నిలుకడ(6:5859)
పోవు-కడ=పోకడ(6:585)

(xvii) -కువ:

తగ్గు-కువ=తక్కువ(3:5991)
తెగు-కువ=తేకువ(4:560)

వేగు-కువ=వేకువ(5:1561)

(xviii) -ట:

ఆడు-ట=ఆట(3:17)

చెమఱు-ట=చెమట(2:1052)

తేఱు-ట=తేట(2:3377)

పండు-ట=పంట(3:1342)

పాడు-ట=పాట(3:17)

వండు-ట=వంట(1:1394)

వేసరు-ట=వేసట(6:8377)

(xix) -టు:

చేడు-టు=చేటు(2:9721)

చొచ్చు-టు=చోటు(2:10525)

పొడుచు-టు=పోటు(4:1578)

వేయు-టు=వేటు(4:1578)

(xx) -డు:

పెంచు-డు=పెంపుడు(2:7571)

వేపు-డు=వేపుడు(2:8448)

(xxi) -త:

గిలిగించు-త=గిలిగింత(3:740)

మడచు-త=మడత(3:1742)

(xxii) - ఁత:

అలయు-త=అలఁత(3:6217)

ఈఁదు-త=ఈఁత(5:2930)

కూయు-త=కూఁత(5:4121)

కోఁయు-త=కోఁత(5:4702)

(xxiii) -న:

దీవించు-న=దీవన(6:1126)

మన్నించు-న=మన్నన(6:4130)

(xxiv) -పెము:

మురియు-పెము=మురిపెంబు(1:4543)

(xxv) -పు:

చాచు-పు=చాపు(6:10210)

చూచు-పు=చూపు(1:4545)

నేర్చు-పు=నేర్పు(1:250)

(xxvi) -పురము:

కాఁచు-పురము=కాఁపురము(4:5043)

(xxvii) -వ:

చేరు-వ=చేరువ(3:4793)

దిగుచు-వ=దిగువ(4:3499)

విలుచు-వ=విలువ(2:862)

(xxviii) -వి:

తెలియు-వి=తెలివి(4:3745)

(xxix) -వు:

కొలుచు-వు=కొలువు(2:1722)

నిలుచు-వు=నిలువు(5:211)

నోచు-వు=నోవు(2:4830)

పూచు-వు=పూవు(2:3005)

పువ్వు(2:8679)

(xxx) -అక:

అంపు-క=అంపక(ము)(5:3373)

## 3.1.2 ద్వైస్థాయి నిష్పన్న నామాలు

(Secondary Derivative Nouns (SDN))

ప్రాథమిక నామాలపై నిర్మాణ ప్రత్యయం(Formative Suffix (FS)) వికల్పంగా, ద్వైస్థాయి నిష్పాదక ప్రత్యయం (Secondary Derivative Suffix (SDS)) నిత్యంగా చేరటంవల్ల ద్వైస్థాయి నిష్పన్న నామాలు (Secondary Derivative Nouns (SDN)) ఏర్పడతాయి.

**(i) నామప్రాతిపదిక + ద్వైస్థాయి నిష్పాదక ప్రత్యయం**
**(Nominal Base (NB) + Secondary Derivative Suffix (SDS))**

**మహద్వాచకాలు: (Masculine)**

-అరి:

నేర్పు-అరి=నేర్పరి(1:234)(ఏకైకప్ర.)

పోటు-అరి=పోటరి(3:2314; 5:3756; 6:5291; 6:5983; 6:7068)

**మహతీ వాచకాలు: (Feminine)**

-అ:

చెలువు-అ=చెలువ(4:688)

-ఆలు:

ఇల్లు-ఆలు=ఇల్లాలు(4:2078)

-ఇ:

ఒయ్యార-ఇ=ఒయ్యారి(1:1540)

-కత్తె:

తచ్చన-కత్తె=తచ్చనకత్తె(2:8424)

-సాని:

యేలిక-సాని=యేలికసాని(3:1561)

దొర-సాని=దొరసాని(2:2637)

**మహతీతర అమహద్వాచకాలు: (Neuter)**

-అము/-అంబు:

చెలువు-అము=చెలువము(5:1450)

చెలువు-అంబు=చెలువంబు(5:2782)

-ఇమి:

కడు-ఇమి=కడిమి(6:7801)

చెలు-ఇమి=చెలిమి(2:7053)

నడు-ఇమి=నడిమి(2:6620)

పోఁడి-ఇమి=పోఁడిమి(3:4784)

మేలు-ఇమి=మేలిమి(6:2789)

వేఁడు-ఇమి=వేఁడిమి(4:2939)

-క:

ఇంచు-క=ఇంచుక(6:7518)

- ఁత:

కొఱఁ-త=కొఱఁత(8525) (ఏకైకప్ర.)

-పు:

మును-పు=మునుపు(6:10778)

-వరి:

తల-వరి=(తలవరి)తలారి(2:9101) <లోపదీర్ఘతనొందిన రూపం

-ఆికము:

చుట్ట-ఆికము=చుట్టఆికము(4:3027)
ప్రాఁత-ఆికము=ప్రాఁతఆికము(2:1812)=(దాస్యం,సేవ)
పెద్ద-ఆికము=పెద్దఆికము(1:4387)

(ii) నామ ప్రాతిపదిక + నిర్మాణ ప్రత్యయం + ద్వైస్థాయి నిష్పాదక ప్రత్యయం (Nominal Base (NB) + Formative Suffix (FS) + Secondary Derivative Suffix (SDS)) వీటిని సంప్రదాయ వ్యాకరణాలు "తద్ధితాలు" అన్నాయి.(చూ. బాలవ్యా. తద్ధిత.)

**మహద్వాచకాలు: (Masculine)**

-ఈ-

మావటి-ఈ- ఁడు=మావటీఁడు(4:2823)
కొండి-ఈ- ఁడు=కొండీఁడు(4:1657)

-కా-

చివ్వె-కా- ఁడు=చివ్వెకాఁడు (3:6188)
చెలి-కా- ఁడు=చెలికాఁడు (3:2874)
తెక్కలి-కా- ంఁడు=తెక్కలికాంఁడు(1:3970)
విలు-కా- ంఁడు=విలుకాంఁడు (2:4951; 3:3212; 3:3550)
వేఁట-కా- ఁడు=వేటగాఁడు(2:1181)

-గా-

పాళె-గా- ఁడు=పాళెగాఁడు(2:7923)
మొన-గా- ఁడు=మొనగాఁడు(6:52)

**మహతీ వాచకాలు: (Feminine)**

జవ-ర్-ఆలు=జవరాలు (6:421)
జోగు-ర్-ఆలు=జోగురాలు (2:3110)

దానవు-ర్-ఆలు=దానవురాలు (3:1610)

మిట్టు-ర్-ఆలు=మిట్టురాలు (2:5308)

రసికు-ర్-ఆలు=రసికురాలు (3:1570)

వంచకు-ర్-ఆలు=వంచకురాలు (2:3909)

**మహతీతర అమహద్వాచకాలు: (Neuter)**

-తన-

గబ్బి-తన-ము (1:4545)
గామిడి-తన-ము (3:1568)
బంటు-తన- ంబు (1:5570; 6:1224)
వెఱ్ఱి-తన-ము (6:1223)

**(iii) విశేషణ ప్రాతిపదిక + ద్వైస్థాయి నిష్పాదక ప్రత్యయం**

**(Adjectival Base (AB) + Secondary Derivative Suffix (SDS))**

-న:

నల్ల-న(2:4335)
చామ-న(3:5794)
మెత్త-న(4:3123)

-అరి:

చిన్న-అరి=చిన్నారి(2:10642)

-ఇంత:

ఒక-ఇంత=ఒకింత(6:9897 తర్వాతి వచనంలో)

-ది:

మంచి-ది(1:1943)

-వాఁడు:

పెద్ద-వాఁడు(4:5467)
నల్లని-వాఁడు(4:5548)

**(iv) విశేషణ ప్రాతిపదిక + నిర్మాణ ప్రత్యయం + ద్వైస్థాయి నిష్పాదక ప్రత్యయం**

**(Adjectival Base (AB) + Formative Suffix (FS) + Secondary Derivative Suffix (SDS))**

-తన-

వెఱ్ఱి-తన-ము(6:1223)
గబ్బి-తన- ంబు(1:4545)
దిట్ట-తన- ంబు(4:3691) (ఏకైకప్ర.)
మంచి-తన- ంబు(2:667)

- ఁదన-

చక్క- ఁదన-ము(1:4619)
కించు- ఁదన- ంబు(2:1123, 2:2618)=నీచభావన

**(v) (ధాతు ప్రాతిపదిక + ప్రాథమిక నిష్పాదక ప్రత్యయం) + ద్వైస్థాయి నిష్పాదక ప్రత్యయం**

**(Verbal Base (VB) + Primary Derivative Suffix (PDS)) + Secondary Derivative Suffix (SDS)**

బాలవ్యాకరణం తద్ధిత పరిచ్ఛేదం("అరమరాదులకు స్వార్థంబునం దిక వర్ణకంబగు " సూ.9)) లో ఇటువంటి రూపాల చర్చఉంది.

(నేరుచు+పు)+అరి=(నేరుపు)+అరి=నేరుపరి> నేర్పరి(1:234)

# 3.1.3 తృతీయ లేక తృతీయానంతర స్థాయి నిష్పన్న నామాలు

## (Thrird level Derivative Nouns (TDN))

ద్వైస్థాయి నిష్పన్న రూపంమీద ప్రత్యయం/పదకల్పం చేరటంవల్ల తృతీయ లేక తృతీయానంతరస్థాయి నిష్పన్న నామం ఏర్పడుతుంది. ఇవి బాలవ్యాకరణంలోని తద్ధిత పరిచ్ఛేదంలో ("ఈ ప్రత్యయంబు కొన్నింటికి స్వార్థంబునం దగు"(సూ.16)) వివరించబడ్డాయి.

-ఆఁడి:

మాయ-లు-ఆఁడి=మాయలాఁడి(1:4629)

-ఈ-

కొండు-ఈ- ఁడు=కొండీఁడు(4:1657)

మావటి-ఈ- ఁడు=మావటీఁడు(4:2823)(ఏకైక(ప్ర.)

-కాఁడు:

చివ్వ-ఎ-కాఁడు=చివ్వెకాఁడు(3:6188)

చెలిమి-కాఁడు=చెలికాఁడు(3:2874)

-బోఁడి:

అడపంపుఁ-బోఁడి(5:1097)
ఇగురాకుఁ-బోఁడి(3:2901)
చిగురాకుఁ-బోడి(3:6329)
తలిరాకు-బోఁడి(1:2740)


## 3.1.4 నామ ప్రాతిపదికలు (స్వరూపం ఆధారంగా)

ఈ అధ్యాయంలో 3.1 నుంచి 3.1.4 వరకూ ఉన్న నామప్రాతిపదికలు వాటి నిర్మాణ స్వరూపం ఆధారంగా అనుశీలించబడ్డాయి.

## 3.1.5 నామ ప్రాతిపదికలు (స్వభావం ఆధారంగా)

స్వభావం ఆధారంగా నామ ప్రాతిపదికల విభజన కింది విధంగా ఉంటుంది. (రామనరసింహం, 2001:31) స్వభావం ఆధారంగా నామాలను ప్రాధమికంగా దేశ్య నామాలు (సిద్ధాలు, సాధ్యాలు), ఆదాన నామాలు అని వింగడించవచ్చు. దేశ్య నామాలలో ప్రాథమిక దేశ్య నామాలు, నిష్పన్న దేశ్యనామాలు అనే విభాగాలు ఉంటాయి. ప్రాథమిక దేశ్య నామాలలో లింగ బోధక ప్రత్యయం చేరనివి, లింగబోధక ప్రత్యయం చేరేవి అనే ఉపవిభాగాలు ఉంటాయి. లింగ బోధక ప్రత్యయం చేరని నామాలలో, మహద్వాచకాలు, అమహద్వాచకాలు, మహతీత రామహద్వాచకాలు అనే ఉప విభాగాలను సాధించవచ్చు. లింగ బోధక ప్రత్యయం చేరే నామాలను మహద్వాచకాలు, మహతీ వాచకాలు, మహతీత రామహద్వాచకాలు అని విభంజించాలి. నిష్పన్న దేశ్య నామాలను ప్రాథమిక నిష్పన్నాలు, ద్వైస్థాయి నిష్పన్నాలు, నామీకృత రూపాలుగా నిరూపించవచ్చు.

పై వివరణను పక్క పుటలోని రేఖాచిత్రంలో నిరూపించడం జరిగింది.


నామాలు
దేశ్యనామాలు (సిద్ధాలు, సాధ్యాలు)
ఆదాన నామాలు
ప్రాథమిక దేశ్య నామాలు
నిష్పన్న దేశ్య నామాలు
లింగబోధక ప్రత్యయం చేరనివి
లింగబోధక ప్రత్యయం చేరేవి
మహద్వాచకాలు
తండ్రి
అమహ
ద్వాచకాలు
తల్లి
మహతీతర
అమహద్వాచకాలు
గది
మహద్వాచకాలు
తమ్ము- ఁడు
మహతీ
వాచకాలు
కోడ్-అలు
మహతీతర
అమహ
ద్వాచకాలు
బియ్య-ము
నిష్పన్న దేశ్య నామాలు
ప్రాథమిక నిష్పన్నాలు
ఆడు-ట=ఆట
చేయు-ట=చేత
ఏలు-ఇక=ఏలిక
మాఱు-పు=మార్పు
నామీకృత రూపాలు
మంచి (విణ.)
మంచిది(మహత్యర్థకం, మహతీతర
అమహద్వాచకం)
మంచివాఁడు(మహదర్థకం)
మంచివారు(మహన్మహతీ)
మంచివి(మహతీతర అమహద్వాచకం)
ద్వైస్థాయి నిష్పన్నాలు
లింగ బోధక ప్రత్యయం చేరేవి
అంద-ము(మహతీర అమహద్వాచకం)
అంద-గాఁడు(మహదర్థకం)
అంద-గత్తియ(మహత్యర్థకం)
లింగ బోధక ప్రత్యయం చేరనివి
బేహారము
బేహారి

# 3.2 ఆదాన నామాలు (borrowed nouns)

శ్రీరామాయణం కావ్యభాషలోని ఆదాననామాలను (i) తత్సమాలు (ii) తద్భవాలు (iii) సంస్కృత ప్రాకృతేతర భాషాపదాలుగా వింగడించవచ్చు.

## 3.2.1 తత్సమాలు

సంస్కృత ప్రాతిపదికలకు తెలుగు లింగ బోధక ప్రత్యయాలు చేరి తత్సమ రూపాలు ఏర్పడుతున్నాయి. శ్రీరామాయణం కావ్యభాషలోని తత్సమ పద నిర్మాణ స్వరూపం కింది విధంగా ఉంది.

### 3.2.1.1 అజంత ప్రాతిపదికలు

#### 3.2.1.1.1 అకారాంత పుంలింగ ప్రాతిపదికలు

సంస్కృత అకారాంత పుంలింగ ప్రాతిపదికలు తెలుగులో - ండు/- ఁడు అనే లింగ వచన విభక్తి ప్రత్యయాలు పొందుతాయి. అపుడు అకారాంత పుంలింగ ప్రాతిపదికలు ఉకారాంతాలుగా మారతాయి.

ఇంద్ర: ఇంద్రు- ండు(6:10020)
ఇంద్రు- ఁడు(6:9729తర్వాతి వచనంలో)
చంద్ర: చంద్రు- ండు(1:316)
చంద్రు- ఁడు(6:11398)
పుత్ర: పుత్రు- ండు(2:6371)
పుత్రు- ఁడు(2:5933)
సూర్య: సూర్యు- ండు(6:10092 తర్వాతి వచనంలో)
సూర్యు- ఁడు(5:1971)

#### 3.2.1.1.2 ఇకారాంత సంస్కృత పుంలింగ ప్రాతిపదికలు

సంస్కృత ఇకారాంత పుంలింగ ప్రాతిపదికలు తత్సమాలుగా మారేపుడు ఏవిధమైన మార్పులూ కలగవు.

హరి (1:200)
భక్తి (5:2411)
ముని (1:224)

### 3.2.1.1.3 ఉకారాంత పుంలింగ ప్రాతిపదికలు

దైవ/మనుష్య వాచకాలు, తిర్యగ్జడ వాచకాలకు -వు అనే సంయోజక ప్రత్యయం చేరి ఉకారాంత పుంలింగ ప్రాతిపదికలు ఏర్పడతాయి. వీటిలో దైవ/మనుష్యవాచకాలు ఁడు/- ండులను కూడా గ్రహిస్తాయి.

**దైవ/మనుష్య వాచకాలు:**

విష్ణువు (1:1533తర్వాతి వచనంలో)
వటువు (5:287)

**తిర్యగ్జడ వాచకాలు:**

ధేనువు(1:3892)
జంతువు(1:4674)
కేతువు(2:6570)
రాహువు(3:2184)

పై ఉదాహరణల్లో "రాహు" శబ్దం "-వు", అనే ప్రత్యయాన్ని "విభు" శబ్దం "- ఁడు"అనే ప్రత్యయాన్ని మాత్రమే గ్రహిస్తాయి. రాహుఁడు/ ండు, విభుఁవు/ ంవు వంటి రూపాలు శ్రీరామాయణంలో లేవు.

దైవ/మనుష్య వాచకాలు (- ఁడు/- ండులను గ్రహించేవి)

ప్రభుఁడు(4:917)
ప్రభుండు(1:844)
విభుఁడు(6:12227)
విభుండు(1:379)

### 3.2.1.1.4 ఋకారాంత పుంలింగ ప్రాతిపదిలు

ఇటువంటి ప్రాతిపదికల చివరి "ఋకారా"నికి "అకారం" వస్తుంది.

భర్తృ: భర్త(1:1906)

### 3.2.1.1.5 సంస్కృత ఆకారాంత, ఈకారాంత స్త్రీలింగ ప్రాతిపదికలు

మనుష్య వాచకాలు:

వనితా: వనిత(1:3495)
భార్యా: భార్య(2:3420)
జానకీ: జానకి(2:3553)
లక్ష్మీ: లక్ష్మి(2:4629)
దేవీ: దేవి(2:5274)

మనుష్యేతరాలు:

కరుణా: కరుణ(1:2654)
రేఖా: రేఖ(1:2851)
శయ్యా: శయ్య(2:1452)
ధరిత్రీ: ధరిత్రి(1:3230)
పీఠీ: పీఠి(5:3031)
నదీ: నది(1:2150)

ఏకాచ్క నామాలు:

శ్రీ: శ్రీ కర భోగీంద్ర-శిఖర విహారీ!(1:1)
స్త్రీ: స్త్రీ లోలుఁడును వైన-క్షితిపతికైక(2:2351)

### 3.2.1.1.6 హ్రస్వ ఇకారాంత సంస్కృత స్త్రీలింగ ప్రాతిపదికలు

మనుష్య/మనుష్యేతర వాచకాల్లో ఏమార్పూ రాదు.

భక్తి(2:2797)
గతి(2:2967)